నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులుగంట లక్ష్మమ్మకు 17 వేలు, బెల్లంకొండ సత్తయ్యకు రూ.60 వేలు, బలుగూరి అంజయ్యకు రూ.35 వేలు, కాటం జంగమ్మకు రూ.56 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. బుధవారం గ్రామ సర్పంచ్ బలుగూరి విష్ణువర్ధన్ ఈ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోని నరసింహులగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాటం శంకర్, జాల వెంకటయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ అండాలునరసింహ, వార్డు సభ్యులు కాటం వీరస్వామి, కొమ్మనబోయిన యాదయ్య, బిసు వల్లయ్య, జింకల వెంకటయ్య, కొమ్మనబోయిన లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతన్న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కల్లుగీత కార్మికుల మహా ధర్నా పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని, తదితర సమస్యలన్నీ పరిష్కరించాలని ఈ నెల 22న హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి గీత కార్మికుడు ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతటి సత్యనారాయణ, బొల్లు రవీందర్, దండు రవి, మాడగొని సైదులు, దండు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు

- ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి
- రోజు 4 నుంచి 5 గంటలు కోత
- ఎండలకు ఉక్కపోతాతో ఉక్కిరి బిక్కిరి
- ఫోన్ చేసినా స్పందించని అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలో విద్యుత్ కోత తీవ్రమయింది. కరెంట్ కష్టాలతో తెలంగాణ పల్లెలు అల్లాడుతున్నాయి. పల్లె ప్రజలు పగటి పూట కరెంట్ సంగతి పూర్తిగా మరిచిపోయారు. ఇక రాత్రి వేళల్లో కూడా కరెంట్ చాలా పరిమితంగా సరఫరా అవుతోంది. కోతల నిడివి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇక కరెంట్ కోతలతో రైతన్నల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. మండలంలోని పెద్దవూర, వెల్మగూడెం, పులిచర్ల, బెట్టేల తండలో సబ్ స్టేషన్లు ఉన్నాయి.
గత వారం రోజులుగా విద్యుత్ కోతలు అధికమాయ్యాయి. మండలంలో ఉన్న సబ్ స్టేషన్లో ఇదే పరిస్థితి ఉంది. త్రీఫెజ్ కరెంట్ లేక గ్రామాల్లో పంచాయతీ బోర్లు నడవడం లేదు. అంతేకాక రెండు రోజులుగా మిషన్ భగీరధ నీళ్లు రావడం లేదు.. కనీసం అవసరాలకు కూడా కరెంట్ లేక నీళ్లు దొరకడం లేదు. రోజుకి నాలుగు నుంచి ఐదు గంటల మాత్రమే పొలాలకు విద్యుత్ సరఫరా అవుతోంది. అది కూడా ఒకేసారి కాకుండా విడతల వారిగా చేస్తుండడంతో కొద్ది కొద్దిగా వస్తున్న నీళ్లు పొలాన్ని కొద్దిగా కూడా తడపలేకపోతున్నాయని, దీని వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేళాపాళాలేని కరెంట్ కోతలతో గృహ వినియోగదారులు, చిన్నతరహా కుటీర పరిశ్రమలు నిర్వహించేవారు, చిరు వ్యాపారులు, కరెంటుపై ఆధారపడ్డ కులవృత్తుల వారు.. ఇలా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.
రోజుకు ఆరు గంటలకుపైగా విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారంటే విద్యుత్ సంక్షోభం రాష్ట్రంలో ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యుత్ లోటు అసాధారణ స్థాయికి చేరుకుందని, డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేకపోవడంతో మండల వ్యాప్తంగా కోతలు అమలుచేస్తున్నామని విద్యుత్ ఉన్నతాధికారులే చెబుతున్నారు. ఈ విషయంలో ట్రాన్స్ కో జెన్ ఉన్నతాధికారులు పూర్తిగా చేతులెత్తేశారు. డిమాండ్ 154 మిలియన్ యూనిట్లు ఉండగా ఉత్పత్తి మాత్రం 128 యూనిట్లే ఉందని దీనివల్ల 25 మిలియన్ యూనిట్ల లోటు ప్రతీరోజు వస్తోందని వారు అంటున్నారు. ఈ కారణంగా విద్యుత్ కోతలను అమలుచేయక తప్పని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ట్రాన్స్ కో అధికారులు చెపుతున్నారు. గత వారం రోజులుగా మండలంలో కరెంట్ కోతలు విధిస్తుండడంతో పొలాలు ఎండిపోతున్నాయి. పగలు, రాత్రి ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు కోతలు విధిస్తున్నారు. మంగళవారం రాత్రి నైట్ 7గంటనుంచి 10 వరకు, బుధవారం ఉదయం 3 గంటలు, మధ్యాహ్నం 3మూడు గంటల నుంచి 7 గంటల వరకువిద్యుత్‌కు అంత రాయం కలుగుతుంది.

సబ్ స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు చేస్తున్నాం

ట్రాన్స్ కో ఏఈ దాసు (పెద్దవూర)
సబ్ స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయింది. దానిని బాగుచేస్తున్నాం. గురువారం నుంచి ఎప్పటిలాగే విద్యుత్ సరఫరా అవుతుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గ్రంథాలయ భవనాన్ని బుధవారం జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డులలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి బీటీ రహదారులను, రెనివేషన్, రోడ్డు వెడల్పు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే మాట్లాడారు. అనంతరం ముషంపల్లి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బొర్ర సుధాకర్, దత్త గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, కౌన్సిలర్లు జేరిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్, మారగోని గణేష్, సింగిల్ విండో చైర్మెన్ నాగరత్నం రాజు, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, పార్టీ మండల కార్యదర్శి బడుపుల శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జీవో79ని సవరించి కొత్త జీవో తేవాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను వెంటనే మార్పు చేసి కొత్త జీవోను తీసుకురావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి అత్యధిక మంది వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని, రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెరగటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న 2012 లో విడుదల చేసిన జీవో 79 అమలవుతుందని నేటికీ వేతనాలు సవరించి కొత్త జీవోను విడుదల చేయలేదని, దీని మూలంగా వ్యవసాయ కార్మికులపై ధరల భారం రోజురోజుకు పెరుగుతుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం కింద రూ.18 వేల రూపాయల కన్నా తక్కువ ఇవ్వకూడదని తీర్పు వెల్లడించిందని గుర్తు చేశారు. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని,పెంచిన వ్యవసాయ కార్మికుల వేతనాలను అమలు జరిగేలా, రెవిన్యూ సిబ్బంది ద్వారా గ్రామసభలు నిర్వహించి పెరిగిన కూలి రేట్ల విషయాలను తెలియజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల పెంపుకై తక్షణమే జీవో విడుదల చేసి వ్యవసాయ కార్మికులని ఆదుకోవాలని కోరారు. అనంతరం నల్లగొండ తహసీల్దార్‌కు కూలిరేట్ల జీవో సవరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి దండం పల్లి సరోజా, పట్టణ అధ్యక్షుడు రుద్రాక్ష యాదయ్య, సంఘం నాయకులు గోలి నరసింహ, కట్ట అంజయ్య, వడ్డే ధనమ్మ, రేపాక యాదగిరి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఈ కార్యాలయాల ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరుపేద దళితులకు జీవో నెంబర్ 342 ప్రకారంగా 100 యూనిట్ల ఉచిత విద్యుత్తు గృహ అవసరాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయాల ముందు ఈనెల 25న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని పెద్ద బండలో దళితులు చేత దరఖాస్తులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఉద్యోగులకు, ధనవంతులకు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, వృత్తిదారులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నారని, భూమిలేని నిరుపేద దళితులకు గృహ అవసరాలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 100 యూనిట్లను జీవో నెంబర్ 342 ప్రకారం ఇవ్వాల్సి ఉండగా ఎక్కడ అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రతి దళిత అర్హత గల కుటుంబం కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, విద్యుత్ కనెక్షన్ జిరాక్స్ పత్రాలతో ఏఈ కార్యాలయాల ముందు ధర్నాకు హాజరై దరఖాస్తుల సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గారే నరసింహ, జిల్లా నాయకులు కోట సైదులు రత్నం, యాదయ్య, దాసరి ఆనంద్, దూలపల్లి గిరి, చింత ఎల్లయ్య, బచ్చలకూరి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్‌కు పక్కా భవనాలు నిర్మించాలి



నల్లగొండ కలెక్టరేట్

నకిరేకల్ : జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాలలో ఉండడం వలన అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని పక్కా భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల కళాశాల వసతి గృహం రేకులతో ఉండటం వల్ల వర్షానికి కురుస్తుందన్నారు. బాలికల వసతి గృహానికి దశాబ్ద కాలంగా పక్కాభవన లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో నిర్వహణలో లోపాలను సరి చేసుకోవాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుందని, విద్యార్థులను హాస్టల్ వదిలి వెళ్ళకుండా బాధ్యతగా వ్యవహరించి హాజరు పెంచాలని వార్డెన్లకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లపై సమగ్ర సర్వే నిర్వహించామని సమస్యలపై ఆందోళన పోరాటం నిర్వహిస్తామ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ, జిల్లా నాయకులు తాజేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వాసవి క్లబ్‌కు నేత్ర దానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



రోడ్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున మండలంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్లితే మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఆలేటి చరణ్(23) అనే యువకుడు గడ్డిపల్లి గ్రామంలోని సంతోషిమాత రైస్ మిల్లులో రోజు వారి పనుల కొరకు బైకుపై వెళుతుండగా అవంతిపురం వ్యవసాయ మార్కెట్ వద్ద కుక్కను తప్పించబోయి బైకు అదుప్పి ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కండ్లను వాసవి క్లబ్ కంటి హాస్పిటల్ వారికి మృతుడి కుటుంబ సభ్యులు అందజేసినట్లు వాసవి క్లబ్ ఆర్‌సీ మాశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

నేటి నుండి వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై నేటి నుండి నిరసన దీక్షలు చేపట్టనున్నారు. దీనిలో భాగంగా వైద్య విధాన పరిషత్ పరిధిలోని నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రి ఉద్యోగులు బుధవారం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నుండి తాము మధ్యాహ్నం సమయంలో నిరసనతో కూడిన దీక్షలను చేపట్టబోతున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భాను ప్రసాద్‌కు నోటీసును అందజేశారు. వైద్య విధాన పరిషత్‌ను రద్దుచేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలని, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని, కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని పలు డిమాండ్లతో నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తి, సుధా, చక్రవర్తి, రాజేశ్వరి, పద్మ, కోటేశ్వరరావు, బాలు, రాము, వీరబాబు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సుదీర్ఘ కాలంగా అమలుకు నోచుకోని పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సంఘం ప్రతినిధులు ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధులు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఆచార్య సూర్య ధనుంజయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చాలా కాలంగా ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం, ఏడవ సీపీసీ ఏరియాస్, చైల్డ్ కేర్ సెలవులు, సీపీఎస్ నోటిఫికేషన్, హెల్త్ కార్డ్స్, పదవీ విరమణ వయసు పెంపు అంశాలు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న దృష్ట్యా వాటి పరిష్కారానికి సహకరించాలని ఉపకులపతిని కోరారు. అందుకు ఉపకులపతి సానుకూలంగా స్పందించినట్లు ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య అల్వాల రవి, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ సబీనా, డాక్టర్ వై. ప్రశాంతి, డాక్టర్ మాధురి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రవళిక, డాక్టర్ రామచంద్ర గౌడ్, డాక్టర్ శ్వేత పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన కలిగించాలి

- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



దోమల నివారణ, నిర్మూలనపై ప్రజలకు అవగాహన కలిగించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణ మలేరియా ఎండమాలజిస్ట్ గంగప్ప, మెప్మా సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటి నిలువలలో ఆయిల్ బాల్స్ విడుదల చేయాలని, మురుగు కాలువలలో దోమల మందు పిచికారి చేయాలని ఆదేశించారు. మెక్మా రిసోర్స్ పర్సన్లు వ్యాధులను నివారించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు నాగరాజు, శంకర్, శ్రీనివాస్, మెప్మా టిఎంసి శ్రీనివాస్, పట్టణ మలేరియా సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్లు,ఫీల్డ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశా వర్కర్లు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కి ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, సైదా బేగం, లప్పంగి దుర్గమ్మ, ఆయిల్ కలమ్మ రోజా, విజయ, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం కరెంట్ ఇచ్చి పంట పొలాలను కాపాడాలి

- సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన



నవతెలంగాణ-మిర్యాలగూడ

24 గంటలు కరెంటు ఇచ్చి పంట పొలాలను కాపాడాలని మండలంలోని ఉట్లపల్లి గ్రామ రైతులు బుధవారం సబ్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. గంటల తరబడి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఉట్లపల్లి గ్రామంలో సుమారు 1000 ఎకరాల వరకు వరి నాట్లు వేశారని కరెంట్ సరఫరా సక్రమంగా ఆనందకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు నిరంతరం పొలాలకు కరెంటు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదన్నారు. మా పొలాలకు కేవలం 10 గంటలు మాత్రమే కరెంటు వస్తుందని అది కూడా రెండు విడతల్లో ఇస్తున్నారని అడపా దడపా కరెంటు ఇవ్వడం వల్ల నీళ్లు పంట పొలాలకు కింది వరకు చేరుకోవడం లేదన్నారు. గోర్లు బావుల ద్వారా పంటలను సాగు చేసుకుంటే కరెంట్ సక్రమంగా రాక నీళ్ల అందక వరి పొలాలు ఎండిపోతున్నాయని చెప్పారు. మాకు అందాల్సిన కరెంటు యాద్గర్ పల్లి గ్రామానికి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. 24 గంటలు నిరంతరం కరెంట్ అందించి మా పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కరెంటు విషయంలో అడిగేందుకు వెళితే సబ్ స్టేషన్ వద్ద ఎవరు అందుబాటులో ఉండడం లేదన్నారు. నిరంతరం కరెంటు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తక్కలపల్లి శ్రీనివాస్, ఎస్కే షాబు, పొట్ల శంకర్రావు, తూడి ప్రభాకర్‌రెడ్డి, నరసింహారావు, రెడ్ల కోటిరెడ్డి, పీస్నం బ్రహ్మాచారి, ఆర్ట్ మన్యం, కొండల్‌రెడ్డి, కొండ సైదులు, పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాలసీదారులకు మెరుగైన సేవలే టాటా ఏఐఏ లక్ష్యం

- మిర్యాలగూడలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని వీఆర్ గ్రాండ్ పక్కన మెయిన్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్‌ను బుధవారం నిర్వాహకులు, బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ శీతాకాంత మోహ పత్ర, డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ భరణి ఏరాడ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ యాదగిరి, ట్రెనింగ్ హెడ్ శ్యాం ప్రసాద్ హాజరై నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిర్యాలగూడ బ్రాంచ్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందించడంతోపాటు సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది కష్టపడుతున్నారని వారన్నారు. దేశంలో దాదాపు 540 బ్రాంచీలు, 226 ఆఫీసులు ఉన్నాయన్నారు. వినియోగ కేంద్రాల ఏర్పాటు ద్వారా పాలసీదారులకు మంచి ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజల ప్రయోజనార్థమే మిర్యాలగూడలో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. టాటా ఏఐఏలో కష్టపడే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ అసోసియేట్ మేనేజర్ బానోత్ బాబు, సిబ్బంది, ఏజెంట్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబు వెంటే మేము'

నవతెలంగాణ-మిర్యాలగూడ



చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు, అరెస్టులను నిరసిస్తూ కమ్మ సామాజిక వర్గం, టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలో పలు ప్రధాన వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కమ్మ సామాజిక వర్గం నాయకులు సాదినేని శ్రీనివాసరావు, అరుణ్ కుమార్‌లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని ఆరోపించారు. త్వరలోనే నిజాయితీగా చంద్రబాబు బయటికి వస్తారని తెలిపారు. అయనపై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కమ్మ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు
- గంట పెద్ద రాములు స్తూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు



అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అమరుడు గంట పెద్ద రాములు స్మారకార్థం నిర్మించిన స్తూపన్ని రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు. అనంతరం రాములు ప్రథమ వర్ధంతిలో వారు పాల్గొని మాట్లాడారు. గంట పెద్ద రాములు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీ మహిళ వాటా తేల్చాలి

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య యాదవ్

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీ మహిళల వాటా తేల్చాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల యాదయ్యయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళ బిల్లులో ఎస్సీ, ఎస్టీ మహిళలకు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలల్లో రిజర్వేషన్ కల్పించినట్లే బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం న్యాయం చేయక పోతే బీసీలమంతా ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం చండూరు మండల అధ్యక్షుడు ఆవుల అశోక్ యాదవ్, చామలపల్లి సర్పంచ్ ముడిగ ఎర్రన్నయాదవ్, ఉపాధ్యక్షుడు చొప్పరి రాజు, ఉపాధ్యక్షుడు నల్ల లింగయ్యయాదవ్, కడారి సైదులు, జాల వెంకన్న, వరకాల సత్తయ్య, నల్ల మధు తదితరలు పాల్గొన్నారు.

నాంపల్లిని రెవిన్యూ డివిజన్ చేయాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి



పాత తాలూక కేంద్రమైన నాంపల్లిని రెవిన్యూ డివిజన్ చేయాలని, లేదంటే దేవరకొండ రెవిన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని, చండూర్ కొత్త రెవిన్యూ డివిజన్‌లో కలుప వద్దని నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి, అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌కు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం పదకొండు మండలాల తో ఉన్న దేవరకొండ జిల్లా కేంద్రం అయితే నాంపల్లి, చింత పల్లి, మర్రి గూడెం, గుర్రంపోడు మండలాలతో నాంపల్లి రెవిన్యూ డివిజన్ అవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ పాండు, నాంపల్లి మాజీ సర్పంచ్ శైలజ, సింగిల్ విండో మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు వేలాద్రి, కొండయ్యయాదవ్, ఎస్‌కే.షాంద్ పాషా, జర్నలిస్టులు గురుపాదం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల గ్రామానికి చెందిన శిగ వీరయ్య, అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన గుండు వీరమ్మ ఇటీవల మరణించడం జరిగింది. బుధవారం జై గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని అబ్బులుగౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిర్యాలగోవిందరెడ్డి, శిగ వెంకన్న, శిగ నర్సయ్య, అమరగా నిరాములు,మండవ పెద్దఎల్లయ్య ఎల్లయ్య, మండవనాగరాజు, గుండు వెంకన్న, బొప్పనిరవి, వేముల వినోద్, వాసుదేవరెడ్డి,కొణతంమహేష్‌రెడ్డి, మదాసు దేవేందర్,వేముల మణి, కుంచం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలో స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలను పురస్కరించుకొని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖనం, గ్రామస్తులకు ముగ్గులపోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో మొక్షిత, రుచిత, వైష్ణవి, చిత్రలేఖనం పోటీలో కిరణాంజలి, స్నేహిత, కార్తీక గెలుపొందినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన్‌రెడ్డి తెలిపారు.అదేవిధంగా సుహాసిని, వీరకుమారి, భవాని, స్వరూప గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకమ్మ, ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకన్న, కోటేశ్వరరావు, శోభన, జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో మహిళ మృతి

నవతెలంగాణ-నాగారం

పంట పొలాన్ని కోతులు నాశనం చేస్తున్నాయని పొలం చుట్టూ బైండింగ్ వైర్ కు కరెంట్ కలెక్షన్ ఇచ్చి రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగలు తగిలి మహిళా మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరుగు యశోధ(50) మంగళవారం తన పాడి గేదెకు గడ్డి కోసుకరావడం కోసం మధ్యాహ్నం దాదాపు రెండున్నర గంటల సమయంలో ఊరి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లగా మామిడాల సత్యనారాయణ పొలాన్ని కౌలుకు చేస్తున్న రైతు మోదాల లింగయ్య పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి గ్రామంలో ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.గడ్డి కోయడానికి వెళుతున్న యశోదకు విద్యుత్ తీగల తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహన్ని పొలం మధ్యలో నుండి బయటకు తీయడానికి ప్రయత్నించగా విద్యుత్ ఇంకా విద్యుత్ సరఫరా అవుతుందని తెలుసుకొని జాగ్రత్త పడి కరెంటు సిబ్బంది సహాయంతో కరెంటును బంద్ చేయించి మృతదేహన్ని పొలం నుండి బయటకు తీశారు. బుధవారం సదర్ రైతును నష్టపరిహారం చెల్లించాలని అడగ్గా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు జనగాం- సూర్యాపేట రహదారిపై ధర్నా నిర్వహించారు.ఎస్ఐ ముత్తయ్య మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. ముగ్గురు కూతుళ్లకు వివాహమైంది.మృతురాలి పెద్ద కొడుకు ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు

నవతెలంగాణ-అనంతగిరి

అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులిప్పించేందుకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు.పాలారం గ్రామంలో కొత్త లైసెన్సుల కోసం గీత కార్మికులకు ఎక్సైజ్ ఎస్సై ఏ సత్యనారాయణ టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,ఎక్సైజ్ శాఖ మాత్యులు వి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో అర్హులందరికీ లైసెన్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 75 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది ఏఎల్ఎన్‌రావు,స్థానిక గౌడ సంఘ ం నాయకులు మొక్క రమేష్, ఎంపీటీసీ మట్టపల్లి సైదులు,ఉపేందర్, వట్టికూటి ప్రదీప్, మట్టపల్లిశంకర్‌బాబు, కొండలుగౌడ్, మట్టపల్లి కృష్ణ,లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణం, మండలంకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, పార్టీ పట్టణఅధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ,షఫీ, మదర్, కాజా, నిజాం, ఆప్షన్ సభ్యులు సాదిక్, ఉద్దండు పాల్గొన్నారు.

వీఓఏపై కొనసాగుతున్న విచారణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామ వీఓఏ సమభావన సంఘాల డబ్బులను బ్యాంకులలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకుందని గ్రామానికి చెందిన కొందరు నారాయణ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో ఏపీఎం అజయ్‌కు వినతిపత్రం అందజేశారు.దీంతో వీఓఏ ప్రమీలపై మంగళ, బుధవారాలలో జిల్లా ప్రత్యేక అధికారులు గ్రామంలో విచారణ నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో ఆ అధికారుల బృందం సమభావన సంఘసభ్యుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ విచారణ సమగ్రంగా జరిపి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారుల బృందంలో మల్లేష్, సైదులు, తదితరులు ఉన్నారు.

రేపు జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని భక్తాలపురం, ధర్మాపురం, మహ్మదాపురం, సింగిరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం పర్యటించి ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాలు జరగడం వల్ల చనిపోవడం, కాళ్ళు, చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు బైకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చెట్టుపై నుండి కింద పడిన సంఘం మండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులును పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, ఉప్పలయ్య, లింగయ్య, మండల కమిటీ సభ్యులు సైదులు, రామచంద్ర, లింగయ్య, వెంకటయ్య, రాములు, శ్రీను, ఎంకన్న, గురవయ్య, గోపి పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుని ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో జరుగుతున్న దళితబంధు,బీసీబంధు అక్రమాలపై బుధవారం బీఎస్పీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అడ్డుకోవడం కోసం ముందస్తుగా పోలీసులు బీఎస్పీ మండల అధ్యక్షులు మల్లేపాక కృష్ణను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.

సైబర్‌నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ వెంకయ్య మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి యువకులు చైన్స్ స్నాచర్లుగా మారుతున్నారన్నారు.గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి మహిళలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రమేశ్,లింగయ్య, నాగరాజు, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ శారద నగర్‌లో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి,శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, ఎల్లబోయిన భిక్షం, సాయి పాల్గొన్నారు.

సాగునీరందించి పంటలను కాపాడాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పొట్ట దశకు వచ్చిన వరి పంట సాగునీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్నాయని,సాగర్ ఎడమ కాల్వ నుండి నీటిని సరఫరా చేసి ఆదుకోవాలని మండలంలోని ఆయకట్టురైతులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు,తమ సమస్యను మంత్రి,ముఖ్యమంత్రికి తెలియజేసి పది రోజులు సాగునీరందించినట్టయితే పంట చేతికి వస్తుందని పేర్కొన్నారు.అందకపోతే పంటలు ఎండిపోయి అప్పుల పాలు కావాల్సి వస్తుందన్నారు.70 శాతం కౌలు రైతులే ఉన్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా హుజూర్‌నగర్,కోదాడ ప్రాంతానికి చెందిన 40 వేల ఎకరాలు ఎండిపోయే దశకు చేరుకున్నాయన్నారు. రైతుల బాధను ఆలకించిన ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. సాగునీరు అందించి పంటను కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆయకట్టు రైతులు ఉప్పల యుగంధర్‌రెడ్డి,లింగారెడ్డి,ఇంద్రారెడ్డి, నాగయ్య చలపతి, సైదులు, చిరంజీవి,నాగబాబు, నర్సయ్య, రామాంజనేయులు, కల్యాణ్‌కుమార్, సాంబశివరావు, రైతులు ఉన్నారు.



సంతోషిమాత దేవాలయాన్ని ఎండోమెంట్‌లో విలీనం చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

సంతోషిమాత దేవాలయాన్ని ఎండోమెంట్‌లో విలీనం చేయాలని సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం 2005 వ్యవస్థాపక అధ్యక్షులు కూనప రెడ్డి సంతోష్ అన్నారు. బుధవారం స్థానిక సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు.నెల రోజుల కిందసంతోషిమాత దేవాలయంలో జరుగుతున్న అక్రమాలపై, అమ్మవారి ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగిందని తెలిపారు. కాగా బ్రహ్మాండపల్లి మురళి,నూక వెంకటేశం గుప్తాల మీద రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు,జిల్లా కలెక్టర్‌కు,నల్గొండ దేవదాయ శాఖను, హైకోర్టును ఆశ్రయించామన్నారు.త్వరలోనే వీళ్ళపై చర్యలు ఉంటాయన్నారు. బ్రహ్మాండపల్లి మురళి,నూక వెంకటేశం గుప్తాలు సంతోషిమాత దేవాలయంలోని 25 మంది కమిటీ సభ్యులు ఉన్నారని తెలిపారు. ఒక్కొక్కరి దగ్గర 25 వేల రూపాయలు తీసుకొని గుడిలో సభ్యత్వం ఇచ్చారని చెప్పారు. అన్ని వివరాలు తన దగ్గర ఉన్నాయని త్వరలోనే బయట పెడతానన్నారు. సంతోషిమాత దేవాలయాన్ని ఎండోమెంట్ లో విలీనం చేయకుండా కొంతమంది రాజకీయ నాయకులు ఆపుతున్నారని విమర్శించారు. అదేవిధంగా అమ్మవారి ఆస్తులను పక్కదారి పట్టిస్తున్న కమిటీ సభ్యులపై చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాన్ని ఎండోమెంట్ లో కలిపే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర కార్యదర్శి రాపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణమాదిగ డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారమూ కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికారప్రతినిధి మిరియాల చిన్ని,ములకలపల్లి మధు, కోట లింగయ్యమాదిగ,సంపత్ భవన్,ప్రేమ్‌కుమార్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: ప్రస్తుతం జరుగతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీనుమాదిగ,మండల ఇన్‌చార్జి పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీనివాస్ మరియు కందుకూరి చంద్రయ్య, కందుకూరి సోమేశ్,పడిశాల చందు,కందుకూరి శ్రీను, కందుకూరి అనిల్ కుమార్, కందుకూరి యాదగిరి,బోడ నరసింహ, పోలేపాక నరేష్, కందుకూరి సోమయ్య,పెద్దాపురం దయాకర్,పడిశాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం:మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నదని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ రుద్రపంగు రమేష్ అన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, బీజేపీ ప్రభుత్వం 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికి వర్గీకరణ చేయకపోవడం తగదన్నారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల బాలచంద్రుడు, వీహెచ్‌పీఎస్ ఉమ్మడి మండల నాయకులు చిలక నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పెదపంగు శ్రీను, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల ప్రేమ్ కుమార్, సిపిఐ మండల నాయకులు చింతిరాల రవి, దోసపాటి ప్రభాకర్, చింతిరాల గోపి, కస్తాల సుధాకర్, కందుకూరి మణికుమార్, చింతిరాల సంపత్‌కుమార్, చింతిరాల వంశీ, చింతిరాల భరత్‌కుమార్ పాల్గొన్నారు.



లోఓల్టేజీ విద్యుత్‌తో రైతులలో గందరగోళం

నవతెలంగాణ-చిలుకూరు

లోఓల్టేజీ విద్యుత్‌తో రైతులలో గందరగోళ మొదలైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్సింహారావు అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని కోదాడ-హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై గంటకు పైగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు.వర్షాభావ పరిస్థితులలో నాగార్జునసాగర్ నీరు రాకపోవడంతో బోరుబావుల కింద వరి సేద్యం చేసిన రైతులకు కరెంటు పెద్ద కష్టంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ రైతులకు అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో జరిగింది లేదన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, రోజుకు నాలుగు గంటలు కరెంటు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు.ఈ పరిస్థితులలో సాగర్ నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు, యాదాల వీరస్వామి,బత్తిని వెంకటయ్య,వై.లింగయ్య, పిల్లి వీరమల్లు,గట్టు లింగయ్య, అమరబోయిన కృష్ణ,కత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో అర్హులకు దళిత బంధు పథకాన్ని,బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేయాలనీ బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.అర్హులైన వారందరికీ దళిత బంధు పథకంలో అన్ని విధాల అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన వారి పేర్లు పెట్టడం,దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బంద్ పథకాన్ని అధికార పార్టీ వారి స్వార్థం కోసం అర్హులైన వారికి దళిత బంధును రాకుండా చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు సామాన్యులకు కాదా అధికార పార్టీ నాయకులకి వర్తిస్తాయా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి, నియోజకవర్గఉపాధ్యక్షులు జీలకర్రరామస్వామి, మండలఅధ్యక్షులు తకెళ్ళ నాగార్జున, గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు,అవిరెండ్ల గురవయ్యసతీష్ పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు ఎన్టీఆర్ నగర్లో మున్సిపల్ సాధారణ నిధులు 1,15,500తో ఏర్పాటుచేసిన నూతన బోరు పైప్ లైన్‌ను మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, ఐదవ వార్డ్ కౌన్సిలర్ అలకసరితలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో వారికి శాశ్వత పరిష్కారం కోసం దాత షేక్ హుస్సేన్ సహకారంతో బోర్ వేయించి మున్సిపల్ నిధులతో మోటారు పైపులైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం బోరుదాతను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాస్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బుర్రి వెంకటేశ్వర్లు సిబ్బంది శివ,జానీ, మట్టయ్య, వెంకన్న, నాయకులు హుస్సేన్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ చేకూరేనా..?

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆత్మకూరు మండలంలో ఏపూర్, తుమ్మల పెన్‌పహాడ్ గ్రామాలలో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. జనవరి నెలలో లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. కానీ వాటికి లబ్దిదారులను ఎంపిక చేయలేదు.నేటికీ అర్హులకు డబుల్‌బెడ్రూం ఇండ్ల ఇచ్చినపాపాన పోలేదు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద పేదలకు ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది.దీంతో మండలంలోని ప్రజలు గృహలక్ష్మీ పథకానికి పెద్దఎత్తున ఆత్మకూర్ఎస్ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీల నుండి 3608 మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు.లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేసి అనర్హులను తొలగించారు.అర్హుల లిస్టులను ఫైనల్ చేశారు.ఇప్పటికైనా తమకు గృహలక్ష్మీ పథకానికి ఎంపిక చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలి
సీపీఐ(ఎం) మండలకార్యదర్శి-అవిరె అప్పయ్య



అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మీ పథకాన్ని వర్తింప జేసి త్వరితగతిన ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలి. గృహలక్ష్మీ ఇండ్ల కోసం ప్రజలు పదేండ్లుగా ఎదురు చూస్తు న్నారు. ప్రభుత్వం ఇప్పుడైనా పేదలకు న్యాయం చేయాలి.



వర్షమొస్తే ఇండ్లు కురుస్తుంది
నవిల లింగయ్య- ఏపూర్

మేము ఇద్దరం అన్నదమ్ములం.నిరు పేద కుటుంబానికీ చెందిన వాడిని. చిన్న ఇంటిలో ఉంటున్నాం.వర్షం వేస్తే మేము తడుస్తున్నాం.డబుల్ బెడ్ రూం కోసం, గృహ లక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నా. గృహలక్ష్మీ పథకం మాకు వర్తింప చేసి ఆదుకోవాలి లేదా డబుల్‌బెడ్రూం ఇండ్లు అయినా ఇవ్వాలి.

డీఎస్సీ అభ్యర్థుల పోరాటానికి పీడీఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

డీఎస్సీ ద్వారా 50వేల పోస్టులను భర్తీ చేసి,ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేటలోని ఆ సంఘం కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం మా ఉద్యోగాలు మాకే కావాలంటూ సుదీర్ఘకాలం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశలు అడియాసలయ్యాయన్నారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగమని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందన్నారు.నోటిఫికేషన్ కోసం 5 లక్షల మంది పైగా అభ్యర్థులు ఎదురు చూస్తూ ఉంటే కంటితుడుపు చర్యగా 5000 పోస్టులు ప్రకటించి చేతులు దులుపుకోవడమేంటని ప్రశ్నించారు. స్వయంగా ముఖ్యమంత్రి గారే అసెంబ్లీ వేదికగా 13,500 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పిన 5000 పోస్టులు ప్రకటించడం పట్ల అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మరికంటి హరీష్, పృథ్వీరాజ్, వెంకట్, గుణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-సూర్యాపేట

అన్నదానం మహాదానమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్‌లోని గండూరి జానకమ్మ వాటర్‌ప్లాంట్ సమీపంలో గజానన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ సలీం, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, బెజగం ఫణి, దేవరశెట్టి ఉమారాణి, గజానన్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోనే పదవ వార్డులో విఘ్నేశ్వరుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ రామలింగారెడ్డి, ఎస్సై హరికృష్ణ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం అనేది మంచి కార్యక్రమాన్ని ఇది భక్తితో పాటు పేదల ఆకలి కూడా తీర్చుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా పనికుమారి, రాంరెడ్డి, అట్లూరి మంజుల, ఎడ్ల విజయ్, ధూళిపాల శ్రీనివాస్, కాల్వ శ్రీనివాసరావు, ధనంజయ, కేవీఎస్.మూర్తి, శ్రీనివాసచారి,కొమ్ము శ్రీనివాస్, జక్కుల శంభయ్య,దేవరం పురుషోత్తంరెడ్డి,రామిరెడ్డి,పుల్లారెడ్డి,నర్సిరెడ్డి,రామన్న నతల వెంకటరెడ్డి, కంచర్ల బాబుల్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలనుకునే ప్రభుత్వాలను కూల్చివేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను ప్రముఖ అంబేద్కర్ ఈస్ట్ బేబీ రాజుచేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడమంటే ఈ గ్రామంలో అట్టడుగు వర్గాల జీవితాలలో వెలుగులు నింపడమేనన్నారు. అంబేద్కర్ ఆలోచనల విధానమే నేటి అట్టడుగు వర్గాలు వివిధ హోదాల్లో పొందుతున్న , అవకాశాలు అన్ని అంబేద్కర్ కృషి ఫలితమే.భారతదేశంలో నిమ్న వర్గాల అజ్ఞాన జీవితాలను విజ్ఞానం వైపు నడిపించిన మహాత్మా జ్యోతిరావు పూలే తన గురువు అంబేద్కర్ అని అన్నారని కొనియాడారని తెలిపారు.భారత స్వాతంత్ర్యోద్యమంలో అందరూ దేశ స్వాతంత్ర్యం వైపు పోరాటం చేస్తుంటే అంబేద్కర్ అణగారిన అస్పృశ్య, మహిళా హక్కుల కోసం గొంతెత్తాడన్నారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూఇన్నేళ్ల భారత స్వాతంత్ర్యంలో ఇంకా చాలా వర్గాలకు న్యాయం జరగలేదని,.భారత రాష్ట్ర పతి కూడా ఈ వివక్ష కు అతీతులు కాలేదన్నారు.హైదారాబాద్‌లో వెట్టి నాగుల ప్రాంతంలో బొడ్రాయి ప్రతిష్ఠసందర్భంగా దళితులను వెలి వేసిన సందర్భం మనకు కనిపిస్తుందన్నారు.మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ మేడారం గ్రామంలో తరతరాల బానిసత్వాన్ని తెగ్గోసి అంబేద్కర్ ఆలోచనలకు ప్రాణం పోశారన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్‌దేశాయ్, రఘు, నవీన్, నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే కాంగ్రెస్ హామీలు

తుంగతుర్తి :ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చేవన్నీ ఝూటా హామీలేనని, ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణకు సాధ్యం కాని వాగ్దానాలిచ్చి మోసం చేయాలని చూస్తున్నదని బీఆర్ఎస్ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన హరీష్ యాదవ్ అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.దమ్ముంటే ముందుగా ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కెసీఆర్ సీఎం కాకపోతే ఇంతటి అభివృద్ధి జరిగేదా? 24 గంటల ఉచిత విద్యుత్తు వచ్చేదా? ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందేదా? రైతుబంధు, రైతు బీమా ఇచ్చేవారా? ఒకసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. యోజక వర్గాన్ని అభివృద్ధి పరుస్తున్న స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ప్రజలు అండగా ఉండాలని కోరారు.

రూ.15 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల పాఠశాల విద్యార్థినికి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. పాఠశాలలో 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న నాలం కీర్తికి స్కిన్ క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురై కుటుంబ ఆర్థిక పరిస్థితి దీనస్థితిలో ఉన్నందున నేరేడుచర్ల లయన్స క్లబ్ సహకారంతో కట్టా రవీందర్‌రెడ్డి రూ.5000, నేరేడుచర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు రూ. 4వేలు, మిగిలిన మొత్తాన్ని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వారి ఇంటి వద్ద 15 వేల రూపాయలను ఆస్పత్రి ఖర్చులు నిమిత్తమై కీర్తికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి,పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, బట్టు. మధు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కె.సీతారాంరెడ్డి, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి,లయన్ ఎంజేఎఫ్‌కె శ్రీనివాస్‌రెడ్డి, లయన్ సభ్యులు కర్రి సూర్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు కొప్పులరంగారెడ్డి,జి.రంగారెడ్డి, లాయర్ విశ్వనాథం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సైదిరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

కోదాడరూరల్ :ఈర్ల సైదారెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో ఈర్ల సైదిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఈర్ల నర్సింహారెడ్డి, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, ఈర్ల వెంకట్, నర్సిరెడ్డి, కుక్కడపు సైదులు, కోదాడ సోషల్ మీడియాకోఆర్డినేటర్ నాగేషుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను విస్మరించడం సీఎం కేసీఆర్‌కు తగదు

నవతెలంగాణ-కోదాడరూరల్

ముదిరాజ్‌లను విస్మరించడం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బాషబోయిన భాస్కర్‌రావు, బోళ్లకర్నాకర్, రిటైర్డ్ ఏఎస్పీ బుడిగ అంజయ్య అన్నారు.బుధవారం పట్టణంలో ముదిరాజ్ కులస్తులతో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టి.రామయ్య మూసి శ్రీనివాస్, బి. రాజు, తమ్మనబోయిన వీరబాబు, నాయిని మల్లయ్య, చిలక రమేష్, తమ్మనబోయిన శంకర్, అల్లి వీరబాబు, సారగండ్ల సత్తయ్య, వేముల పుల్లయ్య, నిమ్మనబోయిన మల్లయ్య, అర్వపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-గుండాల



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ క్రీడలలో విద్యార్థుల మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఐ.గిరివర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు అండర్ 14,17 విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారన్నారు. మండల స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పీఈటీలు అట్ల నర్సిరెడ్డి, అమర్, అంజలి, సంధ్యారాణి, ఆశాబేగం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని సంగేంకు చెందిన రావు కరుణాకర్ ఇటీవల మృతిచెందాడు. స్థానిక శాసనసభ్యులు పైళ్లశేఖర్ రెడ్డి పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో 1,32,000 వేల రూపాయల చెక్కును బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ.60వేలు మండలంలోని సంగేంకు చెందిన నరసింహ బీ ఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మెగుళ్ల శ్రీనివాస్, కీసర్ల రాంరెడ్డి, గూడూరు శివశంత్ రెడ్డి ,సురకంటి లక్ష్మారెడ్డి, వలుసం రమేష్,ఎమ్మె లింగస్వామి,ఉండాడీ వెంకటేశం, వరికుప్పల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి

•సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్.డి.జహంగీర్ డిమాండ్‌చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మండలకార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు. సంక్షేమ పథకాల్లో రాజకీయ జోక్యంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ఫండ్ పార్టీ నిధి కాదని, ఆ నిధులు ప్రజల డబ్బులని తెలిపారు. దళితబంధు, గృహలక్ష్మీ, పింఛన్లు, బీసీ, మైనార్టీ పథకాలను నిరంతరంగా కొనసాగించి, అర్హులైన పేదలను గ్రామసభల ద్వారా గుర్తించి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వాలు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశ్, నాయకులు రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, పల్లె మధు, బి.వెంకటేశ్, బోరెం శ్రీనివాస్‌రెడ్డి, జక్కిడి రాంరెడ్డి, అంజిరెడ్డి, అంతటి అశోక్, భీమగోని బాలరాజు, కొండె శ్రీశైలం, సీహెచ్.యాదమ్మ, తగరం ఎల్లయ్య, పి.లక్ష్మయ్య ఆదిమూలం నందీశ్వర్, యాదగిరి, బద్దం అంజయ్య, శ్రీకాంత్, బాలనర్సింహా, స్వరూప పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

•సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 24న ఆదివారం పట్టణ కమిటీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు బంజారాహిల్స్ లోని శ్రీ చైతన్య కళాశాలలో నిర్వహిస్తున్నట్లు వాటిని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ విజ్ఞప్తి చేశారు. బుధవారం రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను పార్టీ విశిష్టత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలపై భారాలు నిరుద్యోగ సమస్య యువజన సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు తాత్కాలిక పథకాలతో పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నల్లధనం డబ్బులు విదేశాల నుండి తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షలు ఇస్తానన్న ప్రధానమంత్రి మోడీ హామీలు నీటి మీద రాతలుగా మారాయి అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు అదా అని అంబానీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం లోబడి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య అంజయ్య, బండి రాములు, పార్వతి, బాలకృష్ణ, బండి రవి పాల్గొన్నారు.

27న వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలి

•మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధి వ్యాప్తంగా ఈ నెల 27న వినాయక నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన నిమజ్జన సన్నాహక సమావేశం ఉత్సవ కమిటీలు, పాలకవర్గం, అధికారులతో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలువురు అనేక విషయాలపై చర్చించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారి సందేహాలు, సూచనలు, సలహాలు వివరించారు. అందరూ భాగస్వాములై ఒకే రోజు శోభాయాత్ర నిర్వహించడం వల్ల అనేక సౌకర్యాలు ఉంటాయన్నారు. శోభాయాత్రకు సంబంధించి లా అండ్ ఆర్డర్ సమస్య ఏమున్నా పోలీసు యంత్రాంగం చూసుకుంటుందన్నారు. ప్రత్యేక ఏర్పాట్లకు సంబంధించి మున్సిపల్ చూసుకుంటుందన్నారు. ఇతరత్రా ఏ సమస్య ఉన్నా సమిష్టిగా ఒకే ఆలోచన చేసి అందరం విజయవంతం చేద్దామని అభిప్రాయపడినట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు దేవేందర్, సైదులు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, డీఈ విశ్వేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, గ్రంథాలయ చైర్మెన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు బండారు నర్సింహా, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ, కానర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఉబ్బు వెంకటయ్య, ఉడుగు వెంకటేశం, సందగల్ల సతీశ్ పాల్గొన్నారు.



పారదర్శకంగా ఓటర్ల జాబితా నమోదు చేయాలి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆదర్శకంగా ఓటర్ల జాబితా నమోదు తయారు చేయాలని, భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం, ఇఆర్ఓ 97 ఆలేరు గఆధ్వర్యంలో, ఆలేరు నియోజకవర్గ, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఓటర్ దరఖాస్తుల చివరి వరకు, వచ్చిన దరఖాస్తుల జాబితాలను సంబంధి త అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహసిల్దార్, ఎన్నికల ఇన్చార్జ్, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు వివిధ రాజకీయ పక్షాల బాధ్యులు పాల్గొన్నారు .

అస్మతుల్లా షాకు ఘనమైన నివాళి

నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు సయ్యద్ హస్మతుల్లా షా 16వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి బుధవారం పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పోతంశెట్టి చంద్రపాల్, దొనకొండ రాములు, డాకూరి జయాకర్, ఏనుగు ధర్మారెడ్డి, పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, బోనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కైరం కొండ వెంకటేష్, ఈరపాక నరసింహ, ఎండి తాహెర్, నక్కల ఆదినారాయణ, పిట్టల బాలరాజ్, తాడూరి నరసింహ, వడిచెర్ల కృష్ణ, పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ -రాజాపేట

విద్యుద్ఘాతంతో ఆవు మృతిచెందిన సంఘటన మండలంలోని పారుపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే పారుపల్లి గ్రామానికి చెందిన కాలే నర్సింలు తన ఆవును రోజువారీగా చెట్టుకు కట్టేవేయడంతో ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న స్తంభానికి చుట్టుకొని షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారుగా 50వేల నష్టం వాటిల్లిందనిరైతు తెలిపారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

బోర్ వెల్స్ పనుల ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో మందపూర్ రోడ్డు వద్ద దోబి ఘాట్ కోసం బోర్ వెల్స్ పనుల నిర్మాణ పనులను బుధవారం ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, దశరథ మరియు రజక సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడు మల్లయ్యకు నివాళి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపాలిటీ లో 1వ వార్డ్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంశీ , తాత ఎలుగల మల్లయ్య ఆరోగ్యంతో బుధవారం మరణించగా, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్యమృతుడి కి నివాళులర్పించారు. మృత దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్, పూల శ్రావణ్, ఒకటో వార్డు అధ్యక్షులు కటకం మల్లేశం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో సర్పంచ్ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గణేష్ మండప నిర్వాహకులకు రాచకొండ పోలీస్ వారి ముఖ్య సూచనల పోస్టర్ ను ఆవిష్కరించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ దుర్గమ్మ దేవలయ ఆవరణలో ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయగాప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి అమని , పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

ఆలయపున నిర్మాణానికి లక్ష విరాళం

నవతెలంగాణ -బీబీనగర్

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి హైదరాబాద్, ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన ఆవుల ప్రేమ్ చందర్-సువర్ణ దంపతులు బుధవారం నాడు ఆలయ ధర్మకర్తల కమిటీకి లక్ష 16 రూపాయల విరాళాన్ని అందజేశారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు దంపతులను సన్మానించినారు. వారికి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, అశోక్ కుమార్, సోం రమేష్ పాల్గొన్నారు.

వెంకటయ్యగౌడ్ నివాళులర్పించిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామంలో గుండాల వెంకటయ్యగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని బుధవారం భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య గౌడ్, బెల్లి మల్లయ్య యాదవ్, ఆ పార్టీ మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మహిళా కార్యదర్శి బండెల అనిత, కోశాధికారి గట్టు రమేష్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, గుండాల రమేష్ గౌడ్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుంది'

నవ తెలంగాణ-మోత్కూర్



బీఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మోత్కూర్ మండల నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పాలనలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీచేసిందని, ఉచిత విద్యుత్ ఇచ్చిందని, సాగునీటి కోసం ప్రాజెక్టులు కట్టిందని, తాగునీటి కోసం కృష్ణా,గోదావరి జలాలు తెచ్చిందని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ, 108, పేదలకు భూములు పంచిందని, ఇందిరమ్మ ఇళ్ల కట్టించిందని తెలిపారు. సీఎం కేసీఆర్ చెప్పుకోవడానికి చేసిందేమీ లేక ఎన్నికలు వచ్చినప్పుడల్లా తెలంగాణ సెంటిమెంట్, ప్రజల మనోభావాలను అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని ఆశపడితే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు తెలంగాణ ప్రజల వనరులను, భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలన్నింటిని నెరవేర్చుతుందన్నారు.

కౌన్సిలర్ నాయిని అరుణ అరెస్టును నిరసిస్తూ ధర్నా



నవతెలంగాణ - భువనగిరి

డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం పురపాలక సంఘ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి కార్యాలయానికి వచ్చిన 4వ వార్డు కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్‌ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలర్ వస్తే వారి సమస్యను చైర్మెన్‌కమిషనర్ పరిష్కరించకపోగా పోలీసు చే అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జాంగిర్, 26వ వార్డు కౌన్సిలర్ వీరపాక నరసింహ, 27 వార్డ్ కౌన్సిలర్ నజీమా నస్రిన్ సలావుద్దీన్, 28వ వార్డ్ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, 19వ వార్డ్ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి యాదవ్, 34 వ వార్డు కౌన్సిలర్ కోళ్ల దుర్గా భవాని, నాయకులు గ్యాస్ చిన్న, కాలియా నాగరాజ్ బట్టు సందీప్, వడిచర్ల శరత్ యాదవ్ పాల్గొన్నారు.

గౌడన్నలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి

•సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్‌గౌడ్

నవతెలంగాణ- రామన్నపేట



గౌడ్ అన్నలు కుల ఐక్యత సాధిస్తూనే రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, మనమెంతో మనకన్నీ సీట్లు అన్ని రాజకీయ పార్టీలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని జెపి గార్డెన్స్‌లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పరిటాల (కప్పల) రవీందర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండి తామెంతో తమకు అన్ని సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేయాలన్నారు. ద్విచక్ర వాహనాలు, సేఫ్టీ మోకులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జనగాని సత్యనారాయణ గౌడ్, గౌరవ సలహాదారులు గోపగోని సారయ్య, కోలా లక్ష్మణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు పరుశురాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గోడిపాల రాజేశం, నాయకులు గోపగోని మీనయ్య, ఎర్ర మహాలింగం, కొండ శేఖర్, కొండ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రవీందర్ ను అభినందించిన ప్రియదర్శిని

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన పరిటాల రవీందర్ ను బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని ప్రమాణ స్వీకారచో కార్యక్రమం పాల్గొని శాలువతో కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట నరసింహ, రాజు తదితరులున్నారు.

మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించాలి

•బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ -రాజాపేట



కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద చౌరస్తా నుండి గాంధీ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ మాట్లాడుతూ మహిళా బిల్లు ముసుగులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. 70 సంవత్సరాలుగా స్వతంత్ర భారతదేశంలో శ్రమతోని సంబంధం లేని వర్గాలు ఈ దేశాన్ని పరిపాలించాయన్నారు. మహిళా బిల్లు ముసుగులో దొరల స్థానంలో మళ్లీ దొరసానులకు పట్టం కట్టే విధానానికి స్వస్తిపలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేత మోత్కుపల్లి రాజు, యువజన సంఘం నాయకుడు చాడ శ్రవణ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం



నవతెలంగాణ-భువనగిరి

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ,పెంచిన వేతనాలు చెల్లించేంత వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్‌ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మెలో భాగంగా బుధవారం మొదటి రోజు జిల్లా కేంద్రంలో వంట కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ జగదేవ్ పూర్ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా వంట కార్మికులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో అమరేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు పెంచిన వేతనాలు అమలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, మణెమ్మ నిర్మల, సంధ్య, లక్ష్మీ, మమత, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కృష్ణవేణి, లలిత, పాల్గొన్నారు.

మాలవ్యకు స్వాగతం

నవతెలంగాణ - భువనగిరి



ఆదిలాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వెళ్తూ భువనగిరిలో ఆగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, రాజస్థాన్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి మహేంద్రజీత్ సింగ్ మాలవ్యకి పట్టణ శివారులోని బైపాస్ వద్ద గల వివేరా హోటల్ వద్ద పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ విభాగం జిల్లాఅధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, యువజన కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, ఎన్ ఎస్ యు ఐ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బొల్లేపల్లి వినయ్ తదితరులు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలపై రాబోవు అసెంబ్లీ ఎన్నికలపై భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలాబలాలపై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మరియు వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు.

మహిళా రిజర్వేషన్‌పై బీజేపీకి చిత్తశుద్ధి నిల్

నవతెలంగాణ -ఆలేరు టౌన్



మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో బీజేపీ మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, మహిళా ఓటర్లను మభ్య పెట్టే డ్రామా అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం మాట్లాడతూ రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో మహిళా ఓటర్లను మభ్య పెట్టేందుకు ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు తెరపైకి తెచ్చారని ఆరోపించారు. మహిళా జనాభా తెలియకుండా ఈ రిజర్వేషన్ ఎలా అమలు చేస్తారన్నారు.లోకసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు 33శాతం అమలు చేయకుండా ఆమోదించడం ఎందుకని, ఎప్పుడో అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో పావని, మంగమ్మ, పద్మ, స్వరూప ,రజిత , దీప ,విశాలాక్షి, ఝాన్సీ, చంద్రకళ, శోభ, లత, వినోద, సబిత, సుగుణ, సృజన ,జయశ్రీ , అంజమ్మ, ప్రసన్న ,పద్మ పాల్గొన్నారు.

ఎంపీటీసీ నిధులతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ధర్మోజీగూడెం గ్రామం ఆరో వార్డులో చందుపట్ల రాజు ఇంటి నుండి పక్కీరు అంజిరెడ్డి ఇంటి వరకు సుమారు 1.50 మీటర్ల వరకు తన ఎంపీటీసీ నిధులు 2లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు బుధవారం స్థానిక ఎంపీటీసీ జిల్లా ఈశ్వరమ్మవెంకటేశం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ధర్మోజి గూడెం సర్పంచ్ చిన్నం లావణ్యమల్లేష్,వార్డు మెంబర్లు పిసాటి బాలమణిరాంరెడ్డి,శ్రీనివాస్ చారి, పిసాటి అంజిరెడ్డి,రజిత,నర్సిరెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాకర్షణ బుట్టల ప్రదర్శన

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం, రైతు బండి శ్రీను ప్రత్యక్షేత్రంలో గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఉనికి, నియంత్రణకు వాడే లింగాకర్షణ బుట్టల వినియోగ పద్ధతిని, పురుగు మందుల పిచికారి సమయంలో వాడే సస్యరక్షణ కిట్లు ప్రత్యక్షముగా ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ బి అనిల్ కుమార్, బి మధు శేఖర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రావేప్ (గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం) విద్యార్థులు సావిక, మేఘన, ప్రసన్న, బేయర్ కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ, గ్రామ అభ్యుదయ రైతులు కే శ్రీశైలం, సిద్దులు, మల్లయ్య, జహంగీర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక సంజీవనగర్ ఫ్యామిలీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్‌జిల్లా అమరేందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు నాయకులు ఏవి కిరణ్ కుమార్ అందే శంకర్ తుమ్మల పాండు పెంట నితీష్ పాల్గొన్నారు. భజరంగ్ వ్యాయామశాల గంజ్ గణపతి నవరాత్రులలో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని డీసీపీ రాజేష్ చంద్ర ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గోరంట్ల శివశంకర్ సరగడ కరణ్ భాస్కర్ అమరేందర్ ముత్యాల సత్యనారాయణ సాయి పాల్గొన్నారు .

కౌన్సిలర్ రేణుకయాదవ్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ సతీమణి 13వ వార్డ్ కౌన్సిలర్ వట్టె రేణుక యాదవ్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు.బుధవారం స్థానిక గాంధీనగర్‌లోని తన నివాసానికి ఆమె చేరుకున్నారు.భర్త జానయ్య కు జరిగిన అన్యాయం పై పోరాడుతూ దాదాపు గా 20 రోజుల తర్వాత ఆమె నివాసానికి రావడంతో మహిళలు స్వాగతం పలికి సన్మానించారు.వారి ఆప్యాయత అనురాగానికి ఆమె బాగోద్వేగానికి లోనయ్యారు.ఇది చూసిన మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన మంత్రి జగదీశ్ రెడ్డి కి వచ్చే ఎన్నికలలో సూర్యాపేట ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మహిళలు కోరారు.మంత్రి జగదీష్ రెడ్డి దాష్టికానికి బలై వన వాసానికి వెళ్లి ఇంటికి వచ్చిన రేణుకకు అండగా ఉంటామని ఆ ప్రాంత మహిళలు పేర్కొన్నారు.

అబాహెల్త్‌కార్డును ఆన్‌లైన్ చేయించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అబా హెల్త్ కార్డును ఆశా కార్యకర్తల వద్ద అర్హులైన వారందరూ ఆన్లైన్ చేయించుకోవాలని డాక్టర్ సనా అన్నారు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఆరోగ్యమేల స్వచ్ఛత అభయాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని కొద్దిపాటి చేర్పులు మార్పులతో ఆహార నియమాలతో ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు అబ హెల్త్ కార్డుల వల్ల 1650 వ్యాధులకు రూ.5 లక్షల లోపు ఆరోగ్య బీమా పొందవచ్చన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని హాస్పిటల్లో వైద్య సౌకర్యాలు కల్పించబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్,సీహెచ్ఓ పద్మ,నూర్జహాన్,ఇందిరాల రామకృష్ణ,ఆర్.మాధవి పాల్గొన్నారు.



హామీలను అమలు చేయాలని కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీలు





- స్తంభించిన కలెక్టరేట్ కార్యాలయం
- వెనుతిరిగిన కలెక్టర్, ఇతర అధికారులు
- డిమాండ్లను నెరవేర్చవలసిందే.. లేదంటే మూల్యం చెల్లించుకోక తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన నేతలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అంగన్‌వాడీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ, ఏఐటీయూసీ)ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు వేలాదిమంది అంగన్‌వాడీలు ఉద్యోగులు కలెక్టరేట్ ముట్టడించారు. దీంతో కార్యాలయం స్తంభించిపోయింది. కలెక్టరేట్ ప్రధాన గేటుకు తాళాలు వేసి అంగన్‌వాడీ ఉద్యోగులు నాలుగు గంటలపాటు బైటాయించడంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు కార్యాలయానికి రాకుండా వెనుతిరిగారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముట్టడిని ఉద్దేశించి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది రోజులుగా రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్న ఆడపడుచుల కోరికలను పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉన్నదన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కార్మిక సంఘాలతో మొదట చర్చలు జరిపి వాగ్దానం చేసినవి అమలు పరచకుండా మాట మార్చడం సరైనది కాదని విమర్శించారు. ఉద్యోగాల పర్మినెంట్, కనీస వేతనాలు, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, వారసులకు ఉద్యోగాలు, మినీ అంగన్‌వాడీలను పూర్తిస్థాయి కేంద్రాలుగా మార్చుతూ అధికారికంగా సర్క్యులర్, జీవోలు ఇచ్చి అంగన్వాడీల సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు.



సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాలపైగా అంగన్‌వాడీ ఉద్యోగులు ఐసీడీఎస్ సంస్థలో పనిచేస్తున్న ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించడం లేదని ఆరోపించారు. అంగన్‌వాడీల పనితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు, ఇతర ప్రజలకు ఏండ్ల తరబడి సేవలందిస్తున్న పట్టించుకోవడం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ నీటి మూటగానే మిగిలిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో పోరాడుతున్న సంఘాలతో చర్చలు జరపకుండా భజన సంఘాలతో చర్చలు జరిపి ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలనే ప్రభుత్వ కుట్రను తిప్పి కొడుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి టీచర్స్ ఆయాలను భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలను ఇతర ఉద్యోగులతో నడుపాలని చూస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనేక రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి లలో ఉద్యోగాలను పర్మినెంట్ చేసి హెల్త్ కార్డులు ఇచ్చారని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, గ్రాడ్యుటి పెన్షన్, పండుగ బోనస్, వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఒకవైపు పని భారం అనేక రెట్లు పెంచి, ప్రభుత్వ పథకాలు సర్వే చేసి తెలంగాణ ప్రభుత్వాన్నికి మంచి పేరు తీసుకొస్తున్న అంగన్‌వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడికి ముందు డైట్ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ మహా ధర్నాకు అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాల జేఏసీ సీఐటీయూ, ఏఐటీయూసీ అధ్యక్షులు పొడిశెట్టి నాగమణి, వనం రాధికలు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి. సలీం, అవుత సైదయ్య, దోటి వెంకన్న, చాపల శ్రీను, దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్‌రెడ్డి, చింతపల్లి బయన్న, ఏర్పుల యాదయ్య, డీ.వెంకన్న, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కే.విజయలక్ష్మి, బీ. పార్వతి, మణెమ్మ, ఏ.సుమతమ్మ ఆర్.శోభ, ఏ.రజిత, ప్రమీల, అరుణ, సాయి విజిత, అన్నపూర్ణ, కళమ్మ, పరిపూర్ణ, స్వరాజ్యం, శాంతి కుమారి, మమత, సుభాషిని, లక్ష్మి, ప్రకృతాంబ, లూర్దు మేరీ, కళ్యాణి, పద్మ, కేదారి సత్యమ్మ, నాగమణి, విజయ, సైదాబీ, శోభ, సుజాత, జయమ్మ, మనిరూప, రత్నమాల, జ్యోతి, గౌరీ, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, ధనుంజయ గౌడ్, నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే తగిన గుణపాఠం

నవతెలంగాణ - భువనగిరిరూరల్

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతి పట్టక తప్పదని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గతపది రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, చేస్తున్న సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి, సుమారు గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు మంత్రితో శాంతియుతమని చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని 10 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదని, ఉద్యమాలను అణచడానికి చూస్తే చరిత్ర క్షమించదన్నారు. ఏళ్ల తరబడి గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడి ఉద్యోగులు ఆయాలు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి మార్చుకొని అంగన్వాడీ సెంటర్లను తాళాలు విరగొట్టి అంగన్వాడీ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం ఐసీడీఎస్ అధికారులు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న, సిహెచ్.రామాకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాకముందు కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ గౌరవ వేతనం తీసుకొని పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కనీస వేతనాలు చెల్లిస్తామని ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన మాటలు నేటికీ అమలు కాలేదని ప్రభుత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయి విషయంలో బీఎల్ఓగా పనిచేస్తూ సేవలు చేయించుకోవడం తప్ప మా సమస్యలు పరిష్కారం చేయడం లేదని, శాంతియుతంగా సమ్మె చేస్తున్న మా పట్ల ప్రభుత్వం వేధింపులు బెదిరింపులు ఆపాలని మా న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు, మంచాల మధు, బొడ్డుపల్లి వెంకటేశం, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు .

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి



- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుధవారం సీఐటీయూ,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మెలో భాగంగా పదవరోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు పది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అధికారుల ద్వారా ఫోన్లు చేయించి భయభ్రాంతులకు గురి చేసి సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలని కోరారు.ఏండ్ల తరబడి చిన్నారులకు సేవ చేస్తున్న అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు.వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనిభారాన్ని తగ్గించాలని కోరారు.అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు.ధర్నాకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు ఏకలక్ష్మి, సోమపంగు రాధాకృష్ణ, శీలం శ్రీను, అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు బొలిశెట్టి భాస్కరమ్మ, అంగన్వాడీ వర్కర్స్ మంగమ్మ,నాగలక్ష్మి,కె.నాగమణి, మంజుల, వజ్రమ్మ, జయమ్మ,జానీభేగం, బుజ్జమ్మ, నాగమణి, ఉమాదేవి,విజయ, సుజాత, యాదమ్మ,దేవమని, వెంకటమ్మ,వనజ,లలిత, జానకి, కవిత, శ్రీదేవి, దుర్గాదేవి, మెర్సమ్మ,అరుణ,కళావతి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సహకారంతో ఆ పార్టీ నాయకులు, మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్‌లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు ఏజాజ్, నీలం పద్మ, కె. సాగర్ రెడ్డి,ఎగిడి. మల్లయ్య, ఎగ్గిడి శ్రీశైలం, బీజని భాస్కర్, సిరిగిరి సాగర్, నీలం వెంకటస్వామి, ఎగ్గిడి యాదగిరి, వల్లెపు ఉప్పలయ్య, ఆంజనేయులు, దడిగె అనిల్, బాల్దే రాములు, సుధాకర్, నాగరాజు, మహేష్, కిరణ్, సాయికుమార్, నరేష్, పర్రె. రమేష్, కర్రె అజయ్, భార్గవ్, ప్రభు, రాపోలు. విక్రమ్, సంపత్, జుకంటి. ఉప్పలయ్య, చిన్నం రాజు పాల్గొన్నారు.



పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

పోస్టాఫీస్‌లో కల్పిస్తున్న సేవ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి అన్నారు. పట్టణంలోని ఉప తపాల కార్యాలయంలో బుధవారం డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను గ్రామ గ్రామాన నిర్వహిస్తే ప్రజలు చైతన్యమై ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దీంతో ప్రజ లకు మరింత చేరువగా తపాలా సేవలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తపాల శాఖ అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు.పెన్షన్లు, ఉపాధి హామీ పథకం డబ్బుల పంపిణీ,జీవిత బీమా,చిన్న మొత్తాల పొదుపు వంటి సౌకర్యాలు గ్రామీణ ప్రజలకు వరంలా మారాయని చెప్పారు. రు.399 లతో అతి తక్కువ ప్రీమి యంతో రు.10 లక్షల ప్రమాద బీమా అందజేయడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ సూపెరింటెండ్ ఆఫ్ పోస్ట్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు,పోస్టల్ ఇన్స్పెక్టర్ సందీప్, మేనేజర్ రాజేష్,ఐపీపీబీ సీనియర్ మేనేజర్ రాజేష్ రెడ్డి, ఎస్పీఎం జి రవి, మెయిల్ ఓవర్సీస్ జి కోటయ్య, ఎంఏ మతీన్ , పోస్టల్ అసిస్టెంట్స్ రామిరెడ్డి, వేణు, దినేష్ , లలిత, పోస్ట్ మన్స్ , డాక్ సేవక్స్ , గ్రామీణ ప్రాంతాల పోస్ట్ మాస్టర్స్ , అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.

జానయ్య ఆక్రమించిన నా స్థలాన్ని ఇప్పించండి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



డీసీఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ భూ కబ్జాలు రోజుకొకటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.నెల రోజులుగా ఆయన చేసిన భూ ఆక్రమణలతో సూర్యాపేట అట్టుడికి పోతుంది.సూర్యాపేట పరిసర ప్రాంతాలతో పాటు ఖమ్మం,కోదాడ మహబూబ్‌నగర్, జనగాంమహబూబాబాద్, దంతాలపల్లి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి ఆయన బాధితులు పలు పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టిన విషయాన్ని తెలుసుకొని ఒక్కొక్కరు బయటకు వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.తాజాగా సోమవారం మరో బాధితుడు ఎంఏ అజీజ్, జానయ్య ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని విలేకర్ల ముందు వాపోయారు.జానయ్య యాదవ్ తన స్థలాన్ని అక్రమంగా లాక్కున్నాడని, ఆ స్థలాన్ని ఇప్పించి న్యాయం చేయాలని మంత్రితో పాటు కలెక్టర్,ఎస్పీలను కోరారు.జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ,రోడ్ నెంబర్ 7లో 500 గజాల స్థలాన్ని 2016లో వట్టె జానయ్య యాదవ్ సోదరుడు వట్టె కృష్ణ వద్ద ఆయన కొనుగోలు చేశానన్నారు.ఆ డాక్యుమెంట్ నెంబర్ 9322/2016తో రికార్డు కూడా నమోదైందన్నారు.ఇందులో తనకు తెలియకుండా జానయ్య తన స్థలంలో 200 గజాలు స్థలాన్ని ఆక్రమణ చేసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఇదేంటని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని,అడ్డు తగిలితే తాము చంపడానికైనా వెనకాడబోమని బెదిరించారని వాపోయారు.నాటి నుండి తాను ఆ స్థలం వైపు వెళ్లాలంటేనే భయం వేసేదన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది మాంద్ర మల్లయ్య కుటుంబాన్ని జానయ్య నివాసం ఉంచాడన్నారు.మల్లయ్యను నాస్థలం నాకు ఇవ్వాలని కోరితే జానయ్య త్వరలోనే బయటకు వస్తారని,రాగానే మీఅంత చూస్తామని పలుమార్లు బెదిరించాడన్నారు.మంత్రికి ఫిర్యాదు చేసినా మీరు మమ్మల్ని ఏం పీకలేరని అసభ్యకరంగా మాట్లాడినట్టు మొర పెట్టుకున్నారు.అక్రమార్కులకు వణుకు పుట్టించాల్సిన ప్రముఖ న్యాయవాదులు కుంట్ల ధర్మార్జున్,బాణాల విజయ్‌కుమార్,కంబాళ్లపల్లి శ్రీనివాస్ లు వారికి వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.వీరితో పాటు విలేకరినని చెప్పుకుంటున్న అమ్మనాయక్ మా స్థలానికి వచ్చినప్పుడల్లా ఫొటోలు, వీడియోలు తీసి జానయ్యకు పంపిస్తానంటూ బెదిరింపులకు గురి చేసేవాడిని బోరున విలపించారు.

బీజేపీ జిల్లా కార్యదర్శి గర్దాస్ సురేష్ రాజీనామా

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామా ఉప సర్పంచ్, యాదాద్రి భువనగిరి బీజేపీజిల్లా కార్యదర్శి గర్దాసు సురేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఆ లేఖను మెయిల్ ద్వారా జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి లకు పంపినట్లు గర్దాసు సురేష్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. గత 35 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని, ఇటీవల కాలంలో బిజెపి రాష్ట్ర నాయకత్వం అవలంబిస్తున్న తీరు బాగోలేదని, చేస్తున్న కార్యక్రమాలు నచ్చక మనస్థాపానికి గురయ్యాను అన్నారు. బీజేపీలో ఉండలేకపోతున్నానని అందుకే రాజీనామా చేసినట్లు తెలిపారు. బండి సంజయ్‌ని తొలగించడం సరైనది కాదన్నారు. లిక్కర్ స్కామ్ లో ఉన్న బీఆర్ఎస్ నాయకురాలు కవిత పట్ల పార్టీ సానుకూలంగా వ్యవహరిస్తుండడంతో రాష్ట్ర పార్టీ గందరగోళం లో ఉందన్నారు.

బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిప్రమాదం



- ప్రమాదం కాలిపోయిన మెడిసిన్స్
- ప్రమాదం నుంచి బయటపడిన తల్లి బిడ్డ క్షేమం

నవతెలంగాణ- బీబీనగర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాద ఘటన జరిగింది ఈ ప్రమాద సమయంలో ఆస్పత్రి మొదటి అంతస్తులో బుధవారం నాడు ఉదయం 5:30 ప్రాంతంలో డెలివరీ అయిన సంగం భవాని అప్పుడే పుట్టిన పాప ను వైద్య సిబ్బంది ఆస్పత్రి బయటకు తరలించారు. దీంతో ప్రమాదం నుంచి తల్లి బిడ్డ క్షేమంగా బయటపడ్డారు. ఆరోగ్య సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గర్భిణులకు, పసిపిల్లలకు, బాలింతలకు, వేసే వ్యాక్సిన్ లను నిల్వ ఉంచే రిఫ్రిజిరేటర్ వద్ద విద్యుత్ షాక్ సర్క్యూట్ జరగడం వల్ల ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా ఆస్పత్రి మొత్తం దట్టమైన పొగలు రావడం తో నైట్ వాచ్ మెన్ డ్యూటీలో ఉన్న స్వామి హుటాహుటిన షార్ట్ సర్క్యూట్ జరిగిన ప్రాంతంలో నీటితో మంటలు అపే ప్రయత్నం చేశారు. మంటలు అదుపు కాకపోవడంతో ఆరోగ్య సిబ్బంది పోలీస్ వారికి అగ్నిమాపక శాఖకు సమాచారం తెలపడంతో భువనగిరి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం వల్ల ఆసుపత్రిలో సుమారు రెండు లక్షల మేర నష్టం వాటిలిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్. యాదగిరి తెలిపారు. ప్రమాద సమయంలో ఉన్న బాలింతను చిన్నరావులపల్లి సబ్ సెంటర్ కు అంబులెన్స్ ద్వారా తరలించినట్లు తెలిపారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు

బుధవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ప్రమాద సంఘటన ను తెలుసుకున్న జడ్పిటిసి గోళి ప్రణిత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాసులు వేర్వేరుగా వచ్చి ఆసుపత్రిని పరిశీలించినారు. ప్రమాద గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

భువనగిరిలో లఘుచిత్రం చిత్రీకరణ

నవతెలంగాణ - భువనగిరి

భారతీయ వివాహ వ్యవస్థ చాలా బలమైనది, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు వివాహ వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తుందనే సందేశాన్ని కండ్లకు కట్టినట్లు చూపించే లఘు చిత్రం చిత్రీకరణ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శృతి నగర్‌లో బుధవారం ప్రారంభమైంది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన, వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేసే సంఘటనలు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య సలహాదారులు, షార్ట్ ఫిల్మ్ అండ్ డాక్యుమెంటరీ డైరెక్టర్ సాయి ప్రసాద్ దర్శకత్వంలో నటీనటులు నటించారు. మొదటగా భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తూ వారు, వారి వారి కుటుంబాలకు ఇచ్చే ప్రాముఖ్యతను దర్శకులు చాలా అద్భుతంగా చిత్రీకరించారు. నటీనటులు సహజత్వం తో నటించారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ అండ్ డాక్యుమెంటరీ డైరెక్టర్ సాయి ప్రసాద్ యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, షార్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ నటీనటులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అగ్రనేతలను కలసిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్



అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేని ఢిల్లీలో బుధవారం, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ)మెంబర్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని బీర్ల ఐలయ్య కలిశారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- వలిగొండ రూరల్




మండలంలోని అరూర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి అనంత రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి అనంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గడ్డల కృష్ణ, బోగారం యాదయ్య,బోగారం గణేష్,చాడ స్వామీ,వల్లపు స్వామీ,బుర్ర నరసింహ,సుక్క ముత్యాలు, సుంకిశాల పరమేశ,బండారు మైపాల్ రెడ్డి,కోడితల కన్నయ్య,జినకల మల్లయ్య,వెలిమినేటి పెంటయ్య,పోలేపాక నరసింహ,వేముల రమేష్,వేముల చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ బాటలో...

తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం నడుస్తుండడంతో కాంగ్రెస్ పారీ అభ్యర్థుల ఖరారు పై దృష్టి సారించింది. దేశ రాజాదాని ఢిల్లీలో సీఈసీ సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో టికెట్ ఆశించిన అభ్యర్థుల జాబితాను షార్ట్‌లవుట్ చేసి అందించనున్నారు. ఆ జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విషయాలను పరిగణనలో ఉంచుకొని ఒక్క పేరుతో జాబితా సిద్ధం చేసి ఈ నెల చివరి వారంలో విడుదల చేస్తారని ప్రచారం సాగుతోంది. మొదటి జాబితాలో 30 మంది పేర్లను ప్రకటించనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఆశావహులు తమ అదృష్టాన్ని చివరిసారిగా పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఢిల్లీలో అభ్యర్థులు ఖరారు కానుండడంతో తమ గాడ్ ఫాదర్ ద్వారా టికెట్ దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఢిల్లీ బాట పట్టారు.

- టికెట్ కోసం ఆశావహుల కుస్తీ
- గాడ్ ఫాదర్ ఆశీస్సుల కోసం పాట్లు
- నేతల తలరాతలు బేరీజు వేసిన పరిశీలకులు
- చక్రం తిప్పనున్న ఉత్తమ్
- చివరి వారంలో మొదటి జాబితా

హస్తం నేతలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం నడుస్తుండడంతో కాంగ్రెస్ పారీ అభ్యర్థుల ఖరారు పై దృష్టి సారించింది. దేశ రాజాదాని ఢిల్లీలో సీఈసీ సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో టికెట్ ఆశించిన అభ్యర్థుల జాబితాను షార్ట్‌అవుట్ చేసి అందించనున్నారు. ఆ జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విషయాలను పరిగణనలో ఉంచుకొని ఒక్క పేరుతో జాబితా సిద్ధం చేసి ఈ నెల చివరి వారంలో విడుదల చేస్తారని ప్రచారం సాగుతోంది. మొదటి జాబితాలో 30 మంది పేర్లను ప్రకటించనున్నట్లు తెలుస్తుంది. దీంతో ఆశావహులు తమ అదృష్టాన్ని చివరిసారిగా పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఢిల్లీలో అభ్యర్థులు ఖరారు కానుండడంతో తమ గాడ్ ఫాదర్ ద్వారా టికెట్ దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సభ్యులుగా ఉండడంతో అతని ద్వారా టికెట్ పొందాలని ఆశవాహులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన నేతలు అతనిపై తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలో టికెట్ ఖరారు పై సమావేశం జరుగుతుండడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు ఆశావాహులు ఇప్పటికే ఢిల్లీ బాట పట్టారు. అక్కడే మకాం వేసి ఢిల్లీ పెద్దల ఆశీస్సుల కోసం పావులు కదుపుతున్నారు.

ఇంటింటికి కాంగ్రెస్

విజయభేరి సభ విజయవంత కావడంతో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలతో పార్టీ నేతలు ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఆరు గ్యారెంటీ కార్డులు గురించి ప్రతి ఒకరికి వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో నేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలుపెట్టారు. గ్యారంటీ కార్డు పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. తుక్కుగూడ సభ సక్సెస్ కావడంతో క్షేత్రస్థాయిలో క్యాడర్లో ఉత్సాహం నింపుకుంది.పైరవీ ద్వారా టికెట్లు ఇవ్వబోమని సర్వేల ఆధారంగానే గెలుపు గుర్రాలకు టికెట్ ఇస్తామని గతంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సర్వేలతోపాటు ఢిల్లీ నాయకుల మద్దతు కూడగట్టేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.

పూర్తయిన పరిశీలకుల పర్యటన

ఉమ్మడి నల్గొండ జిల్లాలో నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, ఆశావహుల బలబాలాలను పరిశీలించేందుకు వచ్చిన అగ్రనేతుల పర్యటన పూర్తయింది. ఈనెల 17, 18 తేదీలలో పరిశీలకులు ఆయా నియోజకవర్గాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిపి పార్టీ గెలుపుకు అనుసరించాల్సిన వ్యూహాలు పై చర్చించారు. సిడబ్ల్యుసి సభ్యులైన మాజీ మంత్రి రఘువీరారెడ్డి సూర్యాపేటకు, లాల్జీ దేశాయ్ నల్గొండకు విశ్వనాథ్ భువనగిరి నియోజకవర్గం పార్టీ పరిశీలకులుగా హాజరై పార్టీ పరిస్థితి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి సమగ్ర నివేదిక సమర్పించి మంగళవారం రాత్రి వెళ్లిపోయారు. ఆ నివేదిక కూడా అభ్యర్థుల ఎంపికలో కీలకపాత్ర పోషిస్తుందని పార్టీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

ఈనెల చివరిలో మొదటి జాబితా విడుదల

రానున్న అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఈసీ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో పాటు మిగతా ముఖ్య నాయకులతో బుధవారం ఢిల్లీలో సమావేశం అయినట్లు సమాచారం. గతంలో పంపించిన అభ్యర్థుల జాబితాను సర్వేల ఆధారంగా పూనం పరిశీలించి నాలుగు పేర్లతో కూడిన జాబితను ఏఐసీసీకి అందించినట్లు సమాచారం. ఇందులో అభ్యర్థుల బలబలాలు, పార్టీ పరిస్థితి, ఒక పార్లమెంటులో రెండు బీసీ సీట్లు కేటాయింపులను పరిగణలోకి ఉంచుకొని అన్ని జాగ్రత్తలు తీసుకొని అభ్యర్థుల పేరును ఖరారు చేయనున్నారు ఈనెల చివరన 30 మందితో తొలి జాబితా విడుదల కానున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తొలి జాబితాలో నల్గొండ, హుజూర్‌నగర్, కోదాడ, నాగార్జునసాగర్, సూర్యాపేట, దేవరకొండ నియోజవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులు పేర్లు ప్రకటించనున్నట్లు సమాచారం.

వామపక్షాలకు మిర్యాలగూడ, మునుగోడు..

బీజేపీని ఓడించడం లక్ష్యంగా ఉన్నా వామపక్షాలు ఇండియా కూటమిలో భాగస్వామ్యులుగా ఉన్నాయి. అందులో భాగంగానే త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వామ పక్షాలతో కలిసి పోవాలని కాంగ్రెస్ అగ్ర నేతలు నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే పద్యంలో ఇప్పటికే సిడబ్ల్యూసి సభ్యులు కేసి వేణుగోపాల్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ ఠాక్రే వామపక్ష నేతలతో సంప్రదింపులు జరిపి పొత్తుపై క్లారిటీ వచ్చినట్లు సమాచారం.సీపీఐ(ఎం), సీపీఐకి చెరో రెండు అసెంబ్లీ స్థానాలతో పాటు చెరో ఒక ఎమ్మెల్సీ ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్లు సమాచారం అదే జరిగితే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సీపీఐ(ఎం)కు మిర్యాలగూడ, సీపీఐ కు మునుగోడు నియోజవర్గాలు కేటాయించే అవకాశం కల్పిస్తుంది. దీనిపై దాదాపు ఖరారు అయినట్లు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. కానీ పొత్తుపై ఈ రెండు పార్టీలు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం

- ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ నాయకులకేనా అని ఆందోళన
- సర్పంచ్‌కి గ్రామస్థులకు మధ్య వాగ్వాదం
- ఆందోళన చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిడమనూరు



ప్రభుత్వ పథకాలను అర్హులకు కాకుండా అనర్హులకు అందిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయితీ కార్యాలయానికి గ్రామస్తులు తాళం వేశారు. బీసీ బందు గృహ లక్ష్మి వంటి ప్రభుత్వ పథకాలను అర్హులకు కాకుండా అనర్హులకు అందేలా లిస్ట్ తయారు చేశారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ మంజుల శ్రీనుతో పాటు గ్రామస్తులు పంచాయితీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు సర్పంచ్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని కేవలం బీఆర్ఎస్ పార్టీకే చెందిన వారికే మాత్రం పథకాలు అందేలా చూస్తున్నారని నిరుపేదలకు అందాల్సిన పథకాలను పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. సొంత గ్రామంలో ఉన్న నిరుపేదలను కాదని వేరే ఊరు నుండి బతుకు దేరువుకి వచ్చిన వారికీ గ్రామంలో పథకాలు అందేలా బీఆర్ఎస్ నాయకులు వారి వద్దనుండి డబ్బులూ తీసుకొని పైరవీలు చేస్తున్నారని పేర్కోన్నారు. నాయకుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఆందోళనలో మాజీ సర్పంచ్ మండారి శివ రామకృష్ణ, సలికంటి సత్యం, గజ్జి మదు, వంగాల వేణు, పులి వెంకటేష్, బొర్రా శోభన్, జంపుల రవి, క్రాంతి, పాషా, కోటి, ఇబ్రహీం, నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ చేసి ఓటు అడుగుతా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఓటు అడుగుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొయ్యలగూడెం,పీపుల్ పహాడ్ గ్రామాలలో వాడవాడలను తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలి ఉన్న సీసీ రోడ్లు,అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తారని అధికారులతో,ప్రజా ప్రతినిధులతో ప్రణాళికలు వేయాలని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరొకసారి తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనిచెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ ఎంపిటిసి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి,ఉపసర్పంచి రాఘవేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ,మెట్టు మహేశ్వర్ రెడ్డి,ఆలయ చైర్మెన్ వినుకొండ సత్యనారాయణ పాల్గొన్నారు

ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ధైద రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 17వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి తమ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు పథకాలను మహిళలకు ప్రజలకు సవివరంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే పార్టీ కాదని, చెప్పిన ప్రతి హామీని అమలు చేసే పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు ఎండీ. యూసుఫ్, చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, చనగోని నాగరాజు, శ్రవణ్, పట్టేటి వెంకటేష్, మధు, సాయి, నల్గొండ మహేష్, పందిరి సతీష్, ప్రభుకుమార్, రాం చంద్రయ్య పాల్గొన్నారు.

'బలహీన వర్గాలను ఓట్ల కోసమే ఉపయోగించుకుంటున్నారు'

నవతెలంగాణ-మునుగోడు



బడుగు, బలహీన వర్గాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలు ఓట్ల కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప, జనాభా దామాషా ప్రకారం కేటాయించాల్సిన సీట్లు కేటాయించడం లేదని మహనీయుల పొలిటికల్ ఫ్రింట్ మునుగోడు నియోజకవర్గ చైర్మెన్ మల్ల యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్ జిల్లా వెంకటేష్ మాదిగ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల పొలిటికల్ ఫ్రింట్ రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు మహిళ సంఘాలు మేధావులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి మాదిగ, మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్రయాదవ్, బీసీ సంఘం జాతీయ రాష్ట్ర మాధగోని నరేందర్‌గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నేరటి మల్లేష్‌యాదవ్, వేణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-గరిడేపల్లి



మహిళలకు సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి రాజేంద్రనగర్ డీన్‌ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జల్లా సత్యనారాయణ అన్నారు.మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్ హైదరాబాద్‌కి చెందిన బీయస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసామఅయ విశ్వవిద్యాలయంలో పాల్గొని ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కోర్సు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లవకుమార్ మాట్లాడుతూ మహిళల నైపుణ్యతను పెంపోందించుటకు చేసిన కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో దూపహాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, సీడీపీఓ మల్లీశ్వరి, పీజేటీయస్‌ఏయూ శాస్త్రవేత్తలు డాక్టర్ లక్ష్మీ, చల్ల, డాక్టర్ శ్వేత, డాక్టర్ శ్రీదేవి, అఫిసా జహాన్, రావే కోఆర్డినేటర్, కేవికే శాస్త్రవేత్తలు ఎన్.సుగంధి, కిరణ్, ఆదర్శ్, సీహెచ్.నరేష్, డి.నరేష్, మహిళా రైతులు, బీఎస్సీ, డిగ్రీ కోర్సు విద్యార్థినులు రజిత, శిల్ప, శ్వేత, శ్రావణి, 30 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



ఓటర్ తుది జాబితాకు అన్ని చర్యలూ తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఓటరు తుది జాబితాకు అన్ని చర్యలూ తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తహసిల్దారులకు సూచించారు. బుధవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తాసిల్దారులతో ఫారం 6,7,8 దరఖాస్తులపై సమీక్షించారు.తుది ఓటరు జాబితా ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా, పారదర్శకంగా, పక్కాగా రూపొందించడం జరుగుతుందని, మీ దృష్టికి ఏమైనా సమస్యలు వస్తే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచిస్తూ అందరి సహకారంతో తుది ఓటరు జాబితా రూపొందుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో గ్రామస్థాయి నుండి వివిధ స్థాయిలలో ఉండే ప్రముఖుల పేర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఫారం 6,7, 8 దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించి ఆన్లైన్ పూర్తి చేసుకోవాలని తహసిల్దార్‌లను ఆదేశించారు.

ఎన్నికల నిర్వహణ బాధ్యత సెక్టర్ అధికారులదే

- అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికల నిర్వహణ పూర్తిగా సెక్టర్ అధికారులదే బాధ్యతని అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నకిరేకల్ పట్టణంలో బుధవారం వినాయక బాంకెట్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సెక్టర్ ఆఫీసర్లకు, పోలీస్ సెక్టార్ల ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిషన్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సెక్టర్ ఆఫీసర్లదే అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, సీఐలు, ఎస్సైలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాతరాజు బొందయ్యకు నివాళి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని సంగెంకు చెందిన బాతరాజు బొందయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, కీసర్ల రామ్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, శివశాంత్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, ఉలిపే మల్లేష్, కంకల కిష్టయ్య,బత్తిని లింగయ్య , బత్తిని సహదేవ్, ఉద్దగిరి భాస్కర్, పల్లెర్ల సుధాకర్ , కాసుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నాపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ-గుండాల



దళిత బంధు, కల్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్,పెన్షన్ల మంజూరు విషయంలో తాను డబ్బులు తీసుకున్నానని కొందరు చేస్తున్న అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బొంగు శ్రీశైలం యాదవ్ అన్నారు. బుధవారం అనంతారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు విషయంలో లబ్ధిదారుల నుండి తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపించాలని,అసలు అనంతారం గ్రామంలో ఇప్పటివరకు దళిత బంధు లబ్దిదారులను ఎంపికనే చేయలేదని,తాను ఎక్కడ తప్పు చేయలేదన్నారు.నాపై చేస్తున్న ఆరోపణలకు దళిత కాలనీలోనే తాను బహిరంగ చర్చకు తాను సిద్ధమని మీరు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.బహిరంగ చర్చలో తాను తప్పులు చేసినట్లు నిరూపిస్తే ఎంపీటీసీ పదవికి రాజీనామాతో పాటు,గ్రామ బహిష్కరణకి కూడా తాను సిద్ధమన్నారు.నేను రాజకీయంగా గత ఐదు సంవత్సరాలు గ్రామ సర్పంచ్ గా,ప్రస్తుత ఎంపీటీసీ పదవీకాలంలో ఒక్క రూపాయి కూడా ప్రజల నుండి ఆశించలేదని,ప్రజా సేవ చేస్తున్నానని,తన కష్టంతోనే ఈ స్థాయికి చేరానని అన్నారు.కొందరు నాకు గిట్టని వారు రాజకీయ కక్షతో నాపై తప్పుడు ప్రచారం చేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని,నావిషయంలో మా గ్రామ దళిత సోదరులను కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం అర్హులైన లబ్దిదారులను దళిత బంధుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఇకనైనా తనపై చేస్తున్న అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని,తన జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ఈకార్యక్రమంలో కుమ్మరికుంట్ల రవి,చెరిపల్లి సిద్దులు,మబ్బు రామాంజి,అనురాధ చెరిపల్లి యాదమ్మ,చుక్క శోభ,పెండ్యాల సునీత తదితరులు పాల్గొన్నారు

జానయ్యయాదవ్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి


నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంహెచ్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ దీపిక బిల్లా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జ్యోతి యాదవ్, బీసీ మహిళా సంఘం వైస్ ప్రెసిడెంట్ మంజులగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గాంధీ నగర్ లోని వట్టేజానయ్య యాదవ్ కుటుంబాన్ని వారు పరామర్శించిన అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.జానయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ మహిళా విభాగం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.9 ఏండ్ల కాలంలో పెట్టని కేసులు, బహుజన వాదం ఎత్తుకోగానే రాత్రికి రాత్రి 71 పైగా కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. తక్షణమే వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.జానయ్య ఆచూకీ మంత్రి జగదీశ్‌రెడ్డికి తెలుసని, అతను ఎక్కడున్నా కుటుంబానికి అప్పగించి, ఆ కుటుంబంలో సంతోషం నింపాలని ఆకాంక్షించారు. కేసులు ఎత్తి వేయని పక్షంలో బీసీ మహిళా సంఘం జానయ్య యాదవ్‌కు అండగా ఉండి కేసులు ఎత్తివేసే అంతవరకు నిరంతరం పోరాడుతామని హెచ్చరించారు.గత ఎన్నికల్లో మంత్రి జగదీష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన జానయ్య యాదవును కక్ష సాధింపు ధోరణి తో అక్రమ కేసులు పెట్టడం సముచితం కాదని తెలిపారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచన మేరకు జానయ్య కుటుంబానికి మద్దతు తెలిపేందుకు వచ్చామని పేర్కొన్నారు.బహుజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన అండగా ఉంటామని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో శిరీష, మహిళా విభాగం నాయకురాలు శైలజ మహేశ్వరి, మహేశ్వరి, అనిత, విజయ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు కేవీకి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-గరిడేపల్లి



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన వెలిదండ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కేవీ.సత్యనారాయణను బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం వెలిదండలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెలిదండ ఉన్నత పాఠశాలల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా కె.కనకయ్య మాట్లాడుతూ విద్యార్థులు సమగ్ర వికాసం కోసం వివిధ స్థాయిలో కేవీ చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీవీ.రావు,వెంకటేశ్వరరెడ్డి, బుచ్చారావు, కళావతి, సువర్ణ, రవీందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, చంద్రకళ, నాగలక్ష్మీ, వీరారెడ్డి, నాగయ్యబాబు పాల్గొన్నారు.

ఉచిత ఆయూష్ హెల్త్ మేళా నిర్వహణ

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ప్రభుత్వము ఆయుష్ విభాగము వారి ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు ఇందిర నాంపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారులో బుధవారం ఉచిత ఆయుష్ హెల్త్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కండ్ల కలకలు, జలుబు, దగ్గు రాకుండా నివారణ కోసం ప్రజలకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేసి అందరికీ ఆయుష్ ఆరోగ్యకరదీపికలను అందజేశారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-పెద్దవూర

కోరం లేకపోవడంతో బుధవారం నిర్వహించాల్సిన పెద్దవూర మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్టు ఎంపీడీఓ రమేష్ దీన దయాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెన్నుఅనురాధ సుందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించాల్సిన మండల సభ మండలంలోని 11మంది ఎంపీటీసీలకు నలుగురు మాత్రమే హాజరయ్యారని పేర్కొన్నారు. తదుపరి సమావేశం తెలియచేస్తామని సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిత్తలూరు నాగరాజు భార్య మహేశ్వరి అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధితురాలి కుటుంబ సభ్యులను బుధవారం కలిసి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కిరణ్, నరేందర్, కృష్ణ ప్రసాద్, శ్రీను, సతీష్, గిరి పాల్గొన్నారు. నాగరాజు కుటుంబ సభ్యులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కి ధన్యవాదాలు తెలిపారు.

ఆయుష్మాన్ భారత్‌తో మెరుగైన వైద్యం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విమల కుమారి అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ బస్టాండ్ ఆవరణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విమల కుమారి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ నెల 20 నుండి 27వరకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, ఉచిత మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఎంపిక పూర్తి కాకుండానే ఆందోళన విచారకరం

నవతెలంగాణ-నిడమనూరు

ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బందు, గృహ లక్ష్మీ పథకాలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక పూర్తి కాకుండానే కాంగ్రెస్ నాయకుల పంచాయితీ కార్యాలయంలో విధ్వంసం చెయడం విచారకరమని ముకుందా పురం సర్పంచ్ కేశ శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో అర్హులను కాకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు గృహ లక్ష్మీ, బీసి బందు పథకాలకు సర్పంచ్ ఎంపిక చేశారని ఆరోపిస్తూ పంచాయితీ కార్యాలయానికి తాళం వేశారు. దీంతో సర్పంచ్ కేశ శంకర్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. అర్హులైన అభ్యర్థుల ఎంపిక ఇంకా పూర్తి కాకుండానే కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవలని చూస్తున్నారని తెలిపారు. అర్హులైన వారికీ అదికారులు ఎంపిక చేసి పథకాలను అందిస్తారని తెలిపారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గిరిజనులకు 16 రకాల హామీలను ఇచ్చి వాటిలో మూడు, నాలుగు మాత్రమే అమలు చేశారని మిగతా హామీలను తుంగలో తొక్కరని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నల్లగొండ జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం తమిళనాడు రాష్ట్రంలోని నమక్కల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి గిరిజన మహాసభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నామని ఈ పోరాట ఫలితమే ప్రభుత్వాలు పోడుపట్టాలు 10 శాతం రిజర్వేషన్ తండా గ్రామ పంచాయతీలు వచ్చాయన్నారు.

కిషన్‌రెడ్డి బాధ్యతరాహిత్యాన్ని నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-చింతపల్లి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి బాధ్యతారాహిత్య వైఖరిని నిరసిస్తూ బుధవారం చింతపల్లి మండల చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ సందె యోసు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు హాజరైన నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ, జిల్లా కో-ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ కీలకమైన పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రధాన మంత్రితో మాట్లాడి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టించడంలో కేంద్ర మంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగకపోతే కిషన్ రెడ్డిదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి మారుపాక గోపాల్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర జగన్ మాదిగ , ఎమ్మార్పీఎస్ నాయకులు అరేకంటి యాదయ్య మాదిగ,ఎర్ర వెంకటయ్య మాదిగ,నల్ల వెంకటయ్య మాదిగ, జిల్లాఅబ్బయ్య మాదిగ, ఇజ్జమూరి నర్సింహ్మ మాదిగ పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని మూడో రోజు గణనాథుని నిమజ్జనాల సందర్భంగా 36 వ వార్డులో చిన్నారులు పట్టణంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.





ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం కలిగి ఉండాలి

నవతెలంగాణ- చింతపల్లి

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రామీడి నాగేష్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని మాల్ వ్యవసాయ మార్కెట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిక్కి రామ్‌రెడ్డి, కుందారపు శ్రీనివాస్‌రెడ్డి, పంగనూరి శ్రీనివాస్, రాజురెడ్డి, దర్శన్, రెడ్డిగోని మల్లేష్, సేనారెడ్డి, రెడ్డగోని పెద్దయ్య, అంజిరెడ్డి, కుందారపు నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, రెడ్డగోని. శ్రీను, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సహాయ కార్యదర్శిగా లక్ష్మీకాంత్

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని చీకటిమాడ గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌కు చెందిన పోలగోని లక్ష్మీకాంత్‌ను టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్ల పాటీ కృష్ణారెడ్డి, మారబోయిన మధుసూదన్ నల్లగొండలో నిర్వహించిన సమావేశంలో ఈ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అర్హులైన జర్నలిస్టుల ందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. తమ నియమకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ నలగొండ జిల్లాశాఖ అధ్యక్షుడు పులిమామిడి మహేం దర్‌రెడ్డి, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన గుణగోని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల యాదగిరిరెడ్డి, చిట్యాల రంగారెడ్డి పాల్గొన్నారు.

సంకల్ప ఆస్పత్రి సిబ్బందిపై కేసు నమోదు

- శవాన్ని పోస్టుమార్టంకు తరలించిన పోలీసులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ సత్యనారాయణ బుధవారం తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు లింగయ్య (50) తలనొప్పితో బాధపడుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేరాడు. చేరిన 24 గంటలల్లోనే వైద్యులు నిర్లక్ష్యంగా వైద్యం చేసి ప్రాణంతీశారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. డోసుకు మించిన మాత్రలు వేయడం వల్లనే లింగయ్య చనిపోయాడని ఆయన కుటుంబ సభ్యులు శవంతో ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. రోగికి నిర్లక్ష్యం వైద్యం చేయడమే కాక మృతిని బంధువులపై ఆస్పత్రి సిబ్బంది దాడికి దిగారు. దీంతో మృతిని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆస్పత్రి సిబ్బందిపై కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

22న మోటార్ వాహనాల ఈ-వేలం నోటిఫికేషన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నల్లగొండ పరిధిలోని 104 ఎఫ్‌డీహెచ్‌ఎస్‌కు సంబంధించిన స్క్రాప్ లైట్ మీడియం మోటార్ వాహనాలకు ఈనెల 22న ఈ-వేలం నోటిఫికేషన్ విడుదల చేయబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. www.action.telangana. gov. in నందు పూర్తి వివరాలు లభిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు బుధవారం నాటికి 17 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధార వెంకన్న, కేసాని లక్ష్మీ, అంబర్ల సత్యనారాయణ,చౌడోజు శ్రీధర్, చందపాక నాగరాజు శ్రీనివాస్, వడ్త్య రామునాయక్, పగిడిమర్రి శ్రీనివాస్, ధారం శ్రీను సైదులు,భీమరాజు సాయిలు, ఎండీ.రహీం, చరక వెంకట క్రిష్ణా, గోవర్ధన్, ధనలక్ష్మి, రాధిక, మానస, కవిత, విజిత, ప్రవీణ, విజయ పాల్గొన్నారు.

సకాలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో సకాలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ లతో కలిసి జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రైతు రుణమాఫీ, ఎరువుల లభ్యత, ఆసరా ఫించన్, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి , జీఓ 58 , హరితహారం, పంచాయతీ భవనాల నిర్మాణం, హరితహారం, ఆయిల్ పామ్ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల కు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రుణమాఫీ జరిగిన అర్హత గల ప్రతి రైతు కు పంట రుణం రెన్యువల్ జరగాలని,రైతుకు రుణ మాఫీ ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వారంరోజుల్లో ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని, ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య గృహలక్ష్మి పథకానికి సంబంధించి జిల్లాకు కేటాయించిన ఇండ్లకు లబ్దిదారులను త్వరితగతిన ఎంపిక చేసి, రెండు వారాల్లో ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనుల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని, డిసెంబర్ నాటికి ప్రతి గ్రామ పంచాయతీ భవనం అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామం లో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ లో మిగిలిన 52 ఓపెన్ ప్లాట్ లు,200 పాక్షిక నిర్మాణ గృహాలు వేలం ద్వారా అమ్మకానికి చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఆస్పత్రిలో క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు..వారితో పాటు వచ్చే బంధువులకు లైన్స్ క్లబ్ వారి సహకారంతో తక్కువ ధరకే భోజన వసతి కోసం అన్నపూర్ణ క్యాంటీన్ ను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాంటీన్ కోసం భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాన్ని రెనివేషన్ చేయించి లైన్స్ క్లబ్ వారికి అందజేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కేవీ రమణాచారి, సూపరింటెండెంట్ లచ్చు నాయక్, లైన్స్ క్లబ్ నాయకులు గోలి అమరేందర్‌రెడ్డి, తీగల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.